క్లుప్తంగా

నిరుపేదలకు సరుకుల పంపిణీ

చండూరు : నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ అన్నారు. బుధవారం 22 మంది నిరుపేదలకు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డాక్టర్ కోడి శ్రీనివాసులు–అరుణ దంపతులు నిరుపేదల సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గాంధీజీ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, వెంకటేశ్వర్లు, రమేష్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి పాల్గొన్నారు.

'ఎంపీ'కి నోట్ పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు



భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి నోట్‌బుక్స్ అందజేస్తున్న శ్రవణ్‌రెడ్డి

చిట్యాల: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని చిట్యాల పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు రామిడి శ్రవణ్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వెయ్యి నోట్ పుస్తకాలు, పెన్నులను ఎంపీకి అందజేశారు. కార్యక్రమంలో పర్వతం వేణు, మాండ్ర వెంకన్న, మహమ్మద్ అత్తహార్ పాల్గొన్నారు.

వేణు సంకోజుకు సన్మానం



వేణు దంపతులను సన్మానిస్తున్న సృజన సాహితి సంఘం సభ్యులు

నల్లగొండ: తెలంగాణ ఉద్యమంలో వేణు సంకోజు నిర్వహించిన పాత్ర ఎనలేనిదని సాహితీవేత్త డాక్టర్ తండుకృష్ణ కౌండిన్య అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన సాహితీవేత్త, తెలంగాణ ఉద్యమ కవి వేణు సంకోజు జన్మదినం బుధవారం సృజన సాహితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు సంకోజు దంపతులతో డాక్టర్ తండుకృష్ణ కౌండిన్య కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని సన్మానించారు. సృజన సాహితీ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్, సిలువేరు సాహితీ కళాపీఠం అధ్యక్షుడు సిలువేరు లింగమూర్తి, సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్యలు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రారంభం



ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

మునుగోడు: మండల కేంద్రంలోని కమ్మగూడెంలో గల ఏసునామకరణ దేవాలయంలో ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చర్చిలో ఫాదర్లు, క్రైస్తవ మతస్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఏసు క్రీస్తు జీవిత చరిత్రను వివరించారు. భక్తులు ఏసు క్రీస్తుకు కొవ్వొత్తులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న పెన్షనర్లు

నల్లగొండ టూ టౌన్: నల్లగొండలోని పెన్షనర్స్ భవన్‌లో బుధవారం నల్లగొండ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదవాసుదేవ్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు జి.సుధాకర్, శేషారెడ్డి, జిల్లా పుల్లయ్య, ఎం.కేశవాచారి, కె.పాండు రంగం, మహేశ్వర్, టి.రమేష్, ఎస్.రవిప్రసాదరావు, ఎస్.చక్రపాణి, ఆజాం అలీ, వెంకటయ్య, బాలరాజు, ఎస్.ఆంజనేయులు, సంతోష్‌రెడ్డి, రామలింగం, యాదగిరిరెడ్డి, హుస్సేన్, నాగేశ్వర్‌రావు, శంకర్‌రెడ్డి, మల్లారెడ్డి, కత్తుల శంకర్, ప్రభాకర్, శంకరాచారి, యాదగిరి, గోపాల్ రెడ్డి, రఘునాథం పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

నకిరేకల్ : పీఆర్‌టీయూ నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం మండల శాఖల ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ గుత్త మంజుల, ఆయా మండలాల పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు వంటల ఆనంద్ బాబు, చిక్కుల సుధాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా రమేష్, పున్న శ్రీనివాస్, గుత్తా ప్రభాకర్‌రెడ్డి, లిగిశెట్టి సత్యనారాయణ, మారుపాక నర్సయ్య, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



నకిరేకల్ : కనకదుర్గ ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండ : కేక్ కట్ చేస్తున్న నీలగిరి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ: పట్టణంలోని 30వ వార్డులో కౌన్సిలర్ నవీన్‌కుమార్‌గౌడ్ బుధవారం నూతన సంవత్సర వేడుకలను మున్సిపల్ కార్మికులతో కలిసి జరుపుకున్నారు. కార్మికులతో కలిసి కేక్ కట్ చేశారు. వార్డు సూపర్‌వైజర్ యాదయ్య, కార్మికులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): నూతన సంవత్సరం సందర్భంగా నల్లగొండలోని ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. పానగల్లు ఛాయా సోమేశ్వరాలయం, పచ్చల సోమేశ్వరాలయం, రామగిరి శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం, వీటీ కాలనీ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది.

నకిరేకల్ : నూతన సంవత్సర వేడుకలను బుధవారం నకిరేకల్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. శ్రీకనకదుర్గ ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు చేశారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి తన అనుచరులతో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యాలయంలో...

నకిరేకల్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న గౌడ్, మారం వెంకట్‌రెడ్డి, పల్లె విజయ్, వీరయ్య, యానాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రియానగర్‌లో కాలనీవాసులు కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిట్యాల పట్టణంలోని శివాలయం, శ్రీ కనకదుర్గ ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు.

కేతేపల్లి: మండలంలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేతేపల్లిలోని జపమాలమాత చర్చిలో మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ తమ ఇళ్ల ఎదుట ముగ్గులు వేశారు.

కట్టంగూర్ : నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు బుధవారం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. యువకులు బాణాసంచా కాల్చుతూ కేరింతలతో నూతన సంవత్సరం 2025కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అర్ధరాత్రి నుంచే మహిళలు, చిన్నారులు తమ ఇళ్ల ఎదుట రంగురంగుల ముగ్గులు వేశారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో భక్తులు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

వేడుకలు చేసుకున్న మహిళా కూలీలు

కనగల్: మండలంలోని శాబ్దుల్లాపురంలో బుధవారం ఆ గ్రామ మహిళా కూలీలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మునుగోడు: మండల వ్యాప్తంగా ప్రజలు బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ సంఘాల సభ్యులు, యువకులు కేక్‌లు కట్ చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రామగిరి(నల్లగొండ): సంతోషిమాత ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



నల్లగొండ : క్లాక్‌టవర్ సెయింటినరి బాప్టిస్టు చర్చిలో పాటలు పాడుతున్న యువతులు



నల్లగొండ : కావనెంట్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్ సాల్మన్



నల్లగొండ : షాలోం వర్షిప్ సెంటర్‌లో..



నల్లగొండ: కేక్ కట్ చేస్తున్న కౌన్సిలర్ నవీన్‌కుమార్ గౌడ్



నకిరేకల్ : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చిట్యాల : ప్రియానగర్‌లో..



మునుగోడులో..



రామగిరి రామాలయంలో..



నల్లగొండ పట్టణంలోని జిల్లా కోర్టులో ..

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వెదిర బ్రదర్స్

మునుగోడు: మండలంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు జ్ఞాపికలు అందజేశారు.

భూపాల్‌రెడ్డి దంపతులకు సన్మానం



భూపాల్‌రెడ్డి దంపతులతో గాదరి కిశోర్

నల్లగొండ టూటౌన్: నూతన సంవత్సరం 2025 సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బుధవారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి భూపాల్‌రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా భూపాల్‌రెడ్డి దంపతులు.. కిశోర్ దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

రామగిరి(నల్లగొండ): శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సమితి నల్లగొండ ఆధ్వర్యంలో పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో గల శ్రీ సత్యసాయి మందిరంలో 45రోజులపాటు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ బుధవారం ప్రారంభమైంది. పట్టణంలోని 35వ వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మివెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షకులు సంధ్య, జ్యోతి, శ్రీ సత్యసాయి సేవా సంస్థల నల్లగొండ జిల్లా సేవాదళ్ ఇన్‌చార్జ్ డీవీ.రెడ్డి, జిల్లా మహిళా ఇన్‌చార్జ్ ఝాన్సీ, జయశ్రీ, శ్రీనివాస గుప్తా, డాక్టర్ జయప్రకాష్ రెడ్డి, సమితి కన్వీనర్ విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నీలగిరిలో కాషాయ జెండా ఎగరడం ఖాయం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నీలగిరి మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని వెంకటరమణ కాలనీలో వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు సమక్షంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల నుంచి సుమారు 200 మందికిపైగా బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే త్వరగా అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలుచేయడంలో విఫలమైందని విమర్శించారు. బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్, పాతెపాక సాంబయ్య, లకడాపురం వెంకటేశ్వర్లు, మిర్యాల వెంకటేశం, నాగరాజు, భాస్కర్ పాల్గొన్నారు. పార్టీలో చేరినవారిలో ఈర్ల సైదులు, మునుపటి కిరణ్, నాంపల్లి రమేష్, ఉంగరం సాయి, మునుపటి నగేష్, ముత్తయ్య, అర్జున్, రజినీకాంత్, కృష్ణ, రాములు, రేణుక, పద్మా, చంద్రారెడ్డి, రాణి కళ్యాణి, ఈశ్వరి, అమృతమ్మ, రవీందర్, రఘు, వంశీ, రమేష్, విజయ్ కుమార్, రాజు, వేణు విగ్నేష్, శ్రీకాంత్, మధులు ఉన్నారు.

కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి

నల్లగొండ టూటౌన్: కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని వీటీకాలనీ క్యాంపు కార్యాలయంలో ఉద్యమ నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని, ఇక భవిష్యత్ తమదే అన్నారు. ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు మాజీ మంత్రి కేటీఆర్, ఇతర బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్‌యాదవ్, బొర్ర సుధాకర్, జి.వెంకటేశ్వర్లు, మునగాల నారాయణరావు, సిరిగిరి వెంకట్‌రెడ్డి, మాలె శరణ్యారెడ్డి, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, సింగం రాంమోహన్, మైనం శ్రీనివాస్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ఉత్సవాలు



శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మంగళహారతులతో గోదా భక్త మండలి సభ్యులు

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు మంగళహారతులతో వచ్చి గోదాదేవికి పూజలు చేశారు. గోదా భక్త మండలి ఆధ్వర్యంలో తిరుప్పావై పఠనం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయం ఎదుట సీతారామచంద్ర స్వామి ఆకారంలో ముగ్గులు వేశారు. ఆలయ చైర్మన్ కిషన్ రావు, మాజీ ఎంపీటీసీ నర్సింహారావు, కొప్పు సత్తయ్య, గంగుల వీరయ్య, వనం చందర్‌రావు, అయిటిపాముల యాదగిరి పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చండూరు(గట్టుప్పల్) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం డిమాండ్ చేశారు. సీపీఎం గట్టుప్పల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకులు అంబేద్కర్ గురించి అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, కర్నాటి వెంకటేశం ,పెదగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి, పసుపుల చెన్నయ్య, కర్నాటి యాదయ్య, బొబ్బల చంద్రయ్య, వడ్డేపల్లి లక్ష్మయ్య, దుబ్బాక శంకరయ్య, మొద్దు గాలయ్య, ఖమ్మం పెద్ద యాదయ్య, రేవనపల్లి మారయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి బీరువా బహూకరణ

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శివాంజనేయ స్వామి ఆలయానికి కట్టంగూర్‌కు చెందిన మూడుదుడ్ల సాయిలు–లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.10వేల విలువ గల బీరువాను బుధవారం ఆలయ చైర్మన్ యర్కల శ్రీనుకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి శివప్రసాద్ ఉన్నారు.



బీరువా అందజేస్తున్న దాతలు

వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న నారి ఐలయ్య

చండూరు : భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఐటీయూ సీనియర్ నాయకుడు చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని చేసిన కుటుంబాన్ని రూ.12వేల స్కీంకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. గ్రామ, వార్డు సభలు నిర్వహించి అర్హులను గుర్తించాన్నారు. జెర్రిపోతుల ధనుంజయ, మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కంచర్ల అంజయ్య, బల్లెం స్వామి, ఈరటి వెంకటయ్య, కొత్తపల్లి నరసింహ, లక్ష్మయ్య, నరసింహ పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు

- గరిష్ట స్థాయిలో మూసీ ప్రాజెక్టు నీటిమట్టం
- యాసంగిలో 33వేల ఎకరాల్లో వరిసాగు
- వ్యవసాయ పనుల్లో అన్నదాతలు బిజీ

కేతేపల్లి: మూసీ ఆయకట్టులో యాసంగి వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రాజెక్టులో గరిష్టస్థాయిలో నీటి మట్టం ఉండడంతో ప్రధాన కుడి, ఎడమ కాల్వల పరిధిలో 33 వేల ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందుతోంది. ఈ ఏడాది వానాకాలం ప్రారంభంలోనే మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడంతో అధికారులు వానాకాలం పంటకు సాగు నీరు అందించారు. అయితే ఎగువ నుంచి నిత్యం ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో కొనసాగుండడంతో వానాకాలం పంట కాలం పూర్తయిన తర్వాత కూడా ప్రాజెక్టులో నీటిమట్టం 645 అడుగుల గరిష్ట స్థాయిలో ఉంది. దీంతో ఆయకట్టులో యాసంగి పంటల సాగుకు డిసెంబర్ మొదటి వారంలో నారుమళ్ల సాగుకు 100 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.

వారబందీ పద్ధతిలో..

యాసంగి సాగుకు మూసీ నీటిని నాలుగు విడతలుగా వారబందీ పద్ధతిన విడుదల చేయాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. ఇందులో భాగంగా గత సంవత్సరం డిసెంబర్ 21న మొదటి విడతగా పూర్తిస్థాయిలో కుడి, ఎడమ ప్రధాన కాల్వలకు నీటిని విడుదల చేశారు. కాల్వలకు నీరు విడుదలై పది రోజులు కావొస్తుండడంతో మూసీ ఆయకట్టులో యాసంగి వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.. మొదటి విడత నీటి విడుదల గడువు మరో పదిహేను రోజుల్లో ముగుస్తుండడంతో రైతన్నలు వ్యవసాయ పనుల్లో బిజీగా మారారు. ఇప్పటికే కొంతమంది రైతులు వరినాట్లు పూర్తి చేయగా మరి కొందరు నాట్లు వేసేందుకు మడులు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో దమ్ము చేయడం, ఎరువులను చల్లడం, వరినార్లు తీయడం , నాటు వేయడం తదితర పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే నాట్లు వేసే మహిళా కూలీలకు డిమాండ్ పెరిగింది.



వరినాట్లు వేస్తున్న కూలీలు



ట్రాక్టరుతో దమ్ము చేస్తున్న రైతు

4000 ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి



మూసీ కాల్వకు నీటిని విడుదల చేయడంతో ఆయకట్టు గ్రామాల్లో యాసంగి వరినాట్లు ప్రారంభమయ్యాయి. కేతేపల్లి మండలంలో మూసీ ఆయకట్టు కింద 7,900 ఎకరాల భూములు ఉండగా ప్రస్తుతం 4000 ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యాయి. జనవరి 15నాటికి నాట్లు వేయడం పూర్తవుతాయి. యాసంగిలో 20–25 రోజుల లోపు ఉన్న నారుతోనే నాట్లు వేసుకో వాలి. నారు ముదిరితే దిగుబడి తగ్గే అవకాశముంది.

–బి.పురుషోత్తం, ఏఓ, కేతేపల్లి